శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళి



శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కేశవరావు

మోతీనగర్: శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించిన కాలంలో ప్రజలు అన్ని విధాలుగా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండేవారని సుందర కేశవరావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ వార్డు కార్యాలయం ప్రహరీ పక్కన శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహ స్థాపన 6వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వం రాజ్యాలను పరిపాలించిన ప్రముఖ రాజులలో శ్రీకృష్ణదేవరాయలు ఒకరని గుర్తు చేశారు. కార్యక్రమంలో సుంకర అచ్యుత రామయ్య, అరెకల రాంబాబు, ఉప్పు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వయో వృద్ధులకు సన్మానం



మోతీనగర్: సేవా కార్యక్రమాలు చేయడానికి వయస్సుతో సంబంధం లేదని, మనసుంటే మార్గం ఉంటుందని మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వి. ప్రసాద్ అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ శాఖలో వయో వృద్ధులైన లయన్ ఓబుల్ రెడ్డి, జి.వి.రమణలను ఆదివారం మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నడక, వ్యాయామం, ప్రాణాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ఎస్ మాజీ అధ్యక్షులు నల్లమాల్పు అంజిరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లయన్ అన్నెం కోటిరెడ్డి, సభ్యులు లయన్ బ్రహ్మానందారెడ్డి, లయన్ రమేష్, కుటుంబరావు, చెల్లప్ప, వెంకటరమణ, ఎస్ఎస్ బైరెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని పూర్వికకు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని రామకృష్ణ వీధిలో నివాసం ఉంటున్న మూర్తి, అభిలాష దంపతుల కుమార్తె పూర్విక తెలంగాణ రాష్ట్ర మెడికల్‌లో 85వ ర్యాంకు సాధించింది. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె. పురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ విద్యార్థిని పూర్వికను సన్మానించి స్వీట్ తినిపించి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జి. ప్రసాద్, ఎస్. శ్రీధర్‌రావు, ఆర్. శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, కిశోర్, తాండవ కృష్ణ, జలంధర్‌రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ నరసింహులుకు సన్మానం



సీఐ నరసింహులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ఆల్విన్‌కాలనీ: జగద్గిరిగుట్ట సీఐగా బాధ్యతలు చేపట్టిన నరసింహులును ఆదివారం పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బస్తీవాసులు పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐను సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, నాయకులు ఆర్. భగవాన్‌రెడ్డి, పి. ధర్మారావు, కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు నానక్‌రాంగూడలో బీజేపీ సభ్యత్వ నమోదు

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో ఈ నెల 14న (నేడు) బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటలకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఇన్‌చార్జిలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

వైభవంగా దసరా వేడుకలు

- సంప్రదాయబద్ధంగా శమీ పూజ
- శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- వేడుకల్లో పెద్ద ఎత్తున్న పాల్గొన్న ప్రజలు

నియోజకవర్గంలో దసరా వేడుకలు వైభవంగా జరిగాయి. మండపాలు, దేవాలయాల్లో నాయకులు, భక్తులు పూజలు చేశారు. సాయంత్రం శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన రావణ దహన వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



వివేకానందనగర్ డివిజన్‌లోని వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



వివేకానందనగర్ చిత్తారమ్మ అమ్మవారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ తదితరులు



అమ్మవారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల విద్యాకల్పన ఏకాంత్ గౌడ్



రావణ దహనంలో పాల్గొన్న మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తదితరులు



వి. రామారావు నగర్‌లో రావణ దహనంలో పాల్గొన్న స్థానికులు



కబీర్‌నగర్ చౌరస్తాలో రావణ దహనంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు



కూకట్‌పల్లిలో విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తదితరులు



వి. రామారావు నగర్‌లో శమీ పూజలో పాల్గొన్న ప్రజలు



వివేకానంద నగర్‌లోని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న దేవరింటి మస్తాన్‌రెడ్డి తదితరులు



తాండ్ర పాపారాయుడు విగ్రహం వద్ద జెండా ఎగరవేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు, పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ సత్యనారాయణ



ఎల్లమ్మబండలోని అంబీర్ చెరువు కట్టమీద వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, సీఐ నరసింహులు, ఎస్ఐ రాజేష్



కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలయ చైర్మన్ కుమారస్వామి



కూకట్‌పల్లి రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గొట్టిముక్కల వెంగళరావు తదితరులు



ఎమ్మెల్యే కృష్ణారావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన అంజయ్య నగర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ



ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్‌లు పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్



శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపంలో చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

రైతు బిడ్డ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో దిట్ట

- నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకున్న సుమంత్‌రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులున్న లక్ష్యం వైపే..



సుమంత్ రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న అమ్మానాన్న

సుభాష్‌నగర్: ప్రస్తుత రోజుల్లో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే నానా కష్టాలు పడాల్సిందే. కానీ ఆ యువకుడిని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా వాటిని లెక్కచేయకుండా ఓవైపు చదువుతూ మరోవైపు ట్యూషన్లు చెబుతూ ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. కష్టపడితే చదివితే సాధించలేనిది ఏమీ ఉండదని నిరూపించాడు. సూరారానికి చెందిన మేరెడ్డి సుమంత్ రెడ్డి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఎంటెక్ పూర్తి చేసిన ఇతను మొదటగా 2020లో చదువుతూ కేంద్రానికి సంబంధించిన బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్(బీఆర్‌ఓ) ఉద్యోగాల పరీక్షల్లో దేశవ్యాప్తంగా ఆరు లక్షల మంది రాయగా సుమంత్ రెడ్డి అర్హత పొంది ఉద్యోగం సాధించాడు. కానీ ఆ ఉద్యోగం వదిలేసి చదువుతూ సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రస్తుతం మైసూర్‌లో జేఈ సివిల్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూనే ఇటీవల జరిగిన టి.జి.పి.ఎస్.సిలో రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది పరీక్షలు రా యగా.. 82వ ర్యాంక్ సాధించి ఆర్అండ్‌బీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా గెజిటెడ్ హోదాలో ఉద్యోగం సాధించాడు. అదేవిధంగా పాలిటెక్నిక్ లెక్చరర్‌గా ఇలా వారం వ్యవధిలో రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. దీంతో కుటుంబంలో ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

వ్యవసాయ కుటుంబం నుంచి..

నల్గొండ జిల్లా లింగోట గ్రామానికి చెందిన మేరెడ్డి భాస్కర్ రెడ్డిది వ్యవసాయ కుటుంబం. అతను 1992లో సూరారానికి వలస వచ్చాడు. స్థానికంగా ఓ ఫార్మా కంపెనీలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఇతని కుమారుడు మేరెడ్డి సుమంత్ రెడ్డి, పాప ధరణి సంతానం.

నా లక్ష్యం ఐఈఎస్...

అమ్మానాన్న చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివించారు. ఇంటర్ చదివేందుకు ఆర్థిక స్థోమత అంతగా లేకపోవడంతో డిప్లొమా చదివాను. ప్రస్తుతం గెజిటెడ్ హోదాలో ఉద్యోగం వచ్చింది. అయినప్పటికీ నా ప్రయాణం ఆపేది లేదు. నా లక్ష్యం ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్(ఐఈఎస్) సాధించి తీరుతా. - సుమంత్‌రెడ్డి

విద్యార్థులకు ఆర్థిక సాయం



విద్యార్థులకు ఆర్థికసాయం అందజేస్తున్న శృంగేరి శారద శంకర మఠం నిర్వాహకులు

మోతీనగర్: ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవా కార్యక్రమాలు సైతం చేపడుతున్నామని శ్రీశృంగేరి శారద శంకరమఠం మోతీనగర్ ధర్మాధికారి సీఎస్ఆర్ మూర్తి అన్నారు. సువర్ణ భారతి మహోత్సవం సందర్భంగా శ్రీ శృంగేరి శారద శంకర మఠం మోతీనగర్ శాఖ ఆధ్వర్యంలో భారతీ తీర్థ మహా స్వామి శ్రీ విధు శేఖర భారతి స్వామి ఆశీస్సులతో పేద విద్యార్థుల చదువు నిమిత్తం 14 మంది విద్యార్థులకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ధర్మాధికారి సీఎస్ఆర్ మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశృంగేరి శారద శంకరమఠం ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ప్రజాహితం కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గతంలో వేద పాఠశాలలకు, నిరుపేదలకు వస్త్రదానం, ఉచిత వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.









ఆకట్టుకున్న 'దాండియా నైట్'

దసరా పండుగను పురస్కరించుకుని రాధే కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా నైట్ కార్యక్రమం ఆకట్టుకుంది. రాయదుర్గంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. 1000 మంది వరకు వినియోగదారులు, రాధే బృందం సభ్యులు ఉల్లాసంగా, ఉత్సాహంగా దాండియా ఆడుతూ, పాడుతూ గడిపారు. ఈ సందర్భంగా రాధే గ్రూప్ ఎండీ రాధే దగ్గుమల్ల మాట్లాడుతూ గ్రూపు సభ్యులు, వినియోగదారులను ఒక్క వేదికపైకి తీసుకువచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రాధే గ్రూపు సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు. -రాయదుర్గం

ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

జగద్గిరిగుట్ట: ప్రజా సమస్యలపై అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు ప్రొఫెసర్ సాయిబాబా అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఆదివారం జగద్గిరిగుట్ట కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలకు సాయిబాబా బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు.